ప్రభుత్వ
జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T)
భీమునిపట్నం

# భీమిలి డైట్
# సమాచార స్రవంతి

సంపుటి 1 | జనవరి 2023 | సంచిక 6




కళా ఉత్సవ్ 2022-23



**District Institute of Education and Training
Bheemunipatnam, Visakhapatnam district.**

## లోపలి పేజీలలో......


| | |
|---|---|
| ప్రిన్సిపాల్ సందేశం | 1 |
| సంపాదకీయం | 2 |
| సహజ వనరుల పరిరక్షణ | 3 |
| Is Listening that can chang your Life | 4 |
| District HMs Review Meeting | 5 |
| Do something today .... for… | 6 |
| Assesment Cell Test | 7 |
| Joint Collector's Visit | 7 |
| Beach Cleaning activity | 8 |
| D.D.R. Workshop | 9 |
| Roundup 2022 Quiz | 10 |
| అక్షరాలు రాయడం ఎలా నేర్పాలి | 11 |
| AKAM- Exhibition | 12 |
| గిరి సంబరాలు | 12 |
| సామజిక ఉద్యమకారిణి ...సావిత్రిబాయి | 13 |
| గణిత దినోత్సవం | 14 |
| Orientation CBSE affiliated schools | 15 |
| ట్యాబుల పంపిణీ కార్యక్రమం | 16 |
| టీచ్ టూల్ శిక్షణ | 17 |
| ఎయిడ్స్ డే | 18 |
| కొత్త ఆశలకు ఊపిరి | 19 |
| పాఠశాల పరిశిలనా కార్యక్రమం () | 20 |
| కవితలు-గేయాలు | 21 |
| ప్రెస్ క్లిప్స్ | 22 |
| Kala Utsav | 23 |
| పరీక్షపై చర్చ ఎంట్రీల మూల్యాంకనం | 27 |
| నాడు-నేడు పురోగతి | 28 |





పాఠకులకు

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు




.... ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు కార్యాలయ సిబ్బంది.
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ, భీమునిపట్నం.



డిశెంబరు 6 న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తున్న డైట్ ప్రిన్సిపాల్ శ్రీ మాణిక్యం నాయుడు, అధ్యాపకుడు శ్రీ గొట్టేటి రవి, ఛాత్రోపాధ్యాయులు.

# *Principal's Message*



We are happy to release the 6th edition of *BHIMILI DIET SAMACHARA SRAVANTHI*, an e magazine, being released every month since August 2022. This edition is a collection of events organized in DIET, Bheemunipatnam & organized by DIET in the month of December 2022. The December month is a hectic month in DIET as usual. Activities like KALA UTSAV as a part of AZADI KA AMRUT MAHOTSAV is conducted in D.I.E.T. on 05.12.2022 and 06.12.2022. Competitions are held in 8 themes for the students studying from classes IX to XII in the district. The winners in each category one from male and one from female, altogether 20 students are selected for the State Level KALAUTSAV. Among them one student has selected in the category of 2-D painting and art for the National Level competitions going to be held in January 2023 in Bhubaneswar. The DIET has become the venue for an innovative programme organized by CCRT, Hyderabad centre to develop District Digital Repository as a part of AZADI KA AMRIT MAHOTSAV through which stories will be collected regarding the persons whose contribution is there in the freedom movement but not recognized so far (Unsung Heroes), the places which have contributed for the freedom movement and of historical importance. State level Assessment cell members selection written test is conducted on 11.12.22 by the SCERT officials in DIET. One of the DIET faculty has acted as protocol officer from the State Education Department for the transit halt of the Union Education Minister Sri. Dharmendra Pradhan on 19.12.22. The DIET faculty has extended their service in organizing the District Level Science exhibitions, District Level Mathematics Day celebrations etc. Sri Muvva Ramalingam, the Joint Director (Services) for School Education has visited the DIET, Bhimili and interacted with the Principal & the faculty members. The student teachers have prepared and presented wonderful Teaching Learning Material in connection with the National Mathematics Day in DIET. The exhibits are witnessed by the students of local high schools. The DIET faculty and the student teachers has involved in the distribution of SAMSUNG TABS loaded with BYJU's content for VIII students supplied by the Department of School Education, Government of A.P. in the district. The faculty and the students have celebrated Christmas in the campus. The last week of December is very hectic with the confidential work regarding the Pariksha Pe Charcha (PPC), 2023.

*....U. Manikyam Naidu.*


## Editorial Board

| | |
|---|---|
| Chief Editor: | Sri. U. Manikyam Naidu, Principal |
| Editor: | Sri. Ravi Gotteti, Lecturer in ICT & Phil. |
| Members: | Sri. L. Sudhakar, Lecturer |
| | Sri. G.G.S. Nageswar Rao, Lecturer |
| | Smt. J. Madhavi, Lecturer |
| | Kum. P. Meghana, Student Teacher |
| | Mr. P. Vishnu Vardhan, Student Teacher |
| | Kum. Chandrika, Student Teacher |
| | Kum. B. Pavani, Student Teacher |
| | Mr. P. Ananda Rao, Student Teacher |
| Photographers: | Mr. V. Satwik, Student Teacher |
| | Kum. M. Mahalakshmi Student Teacher |

# సంపాదకీయం

## ఇండియా యూత్ ఐకాన్

ప్రతీ సంవత్సరం జనవరి 12 రాగానే... భారతీయులంతా యువ దినోత్సవం జరుపుకుంటారు. అందుకు ప్రధాన కారణం స్వామి వివేకానంద. ఆయన జయంతి సందర్భంగా... ఏటా దీన్ని నిర్వహిస్తారు. ఐతే... యూత్ ఐకాన్ (Youth Icon)గా వివేకానంద ఎందుకు మారారు? అసలు ఆయన ఏం చేశారు? ఆయన నుంచి యువత పొందే ప్రేరణ ఏముంది?



స్వామి వివేకానంద (Swami Vivekananda)... 1863 జనవరి 12న పుట్టారు. అసలు పేరు నరేంద్రనాథ్ దత్త. అప్పట్లో బెంగాల్‌లో దైవ సమానులైన రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యుడిగా మారారు. మిగతా శిష్యుల లాగే అన్నీ నేర్చుకున్నారు. ఆ మాత్రం దానికే ఆయన యూత్ ఐకాన్ అవ్వలేదు. స్వామి వివేకానంద చదువుకునే రోజుల్లో కళ్లు మూసి పాఠం వినేవారు. కానీ ఎప్పుడు ఏ లెసన్ తిరిగి చెప్పమన్నా... గడగడా చెప్పేసేవారు. ఆయన్ని ఏక సంతాగ్రహి అంటారు. ఏదైనా ఒకసారి వింటే... ఇక అది మైండ్‌లో ఫిక్స్ అయిపోతుంది. కళ్లు మూసుకున్నప్పుడు తనకు కాంతి లాంటిది కనిపిస్తుందని ఆయన చెప్పేవారు. అలాగని ఆ ఉద్దేశంతో ఆయన్ని యూత్ ఐకాన్ చెయ్యలేదు.

స్వామి వివేకానంద చిన్నప్పుడు వాళ్ల ఇంటికి ఎవరైనా సాయం కోసం వస్తే... ఆయన ఇంట్లో పెద్ద వాళ్లకు తెలియకుండా... రహస్యంగా ఇంటి కిటికీ లోంచి విలువైన వస్తువులను బయటకు విసిరేసేవారు. ఆ వస్తువుల్ని తీసుకునే పేదవాళ్లు... అలా ఆర్థిక సాయం పొందేవాళ్లు. ఆ ఉద్దేశంతో ఆయన్ని యూత్ ఐకాన్ చెయ్యలేదు. రామకృష్ణ దగ్గర అన్ని బోధనలూ, భారతీయ సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, యోగా వంటివి తెలుసుకున్న వివేకానంద.. వాటిని అమెరికా సహా చాలా దేశాలకు వెళ్లి బోధించారు. అలా ఆయన భారత గొప్పదనాన్ని విదేశీయులకు చాటిచెప్పారు. ఈ క్రమంలో ఆయన చాలా కష్టాలు పడ్డారు. దాదాపు 6 నెలల పాటూ రోజు ఒక అరటిపండు మాత్రమే తిని సరిపెట్టుకున్నారు. అందుకే ఆయన యూత్ ఐకాన్ అయ్యారు. ఇండియాలో హిందు మతంలో కీలక సంస్కరణలు, మార్పులకు వివేకానంద శ్రీకారం చుట్టారు. భారతీయుల్లో ఐక్యతను పెంచారు. జాతీయతా భావాన్ని తట్టిలేపారు. ఆయన బోధనలు, సందేశాలూ అప్పట్లో యువతను సన్మార్గంలో నడిపించాయి. అందుకే ఆయన యూత్ ఐకాన్ అయ్యారు. 1893లో అమెరికా... చికాగోలోని ప్రపంచ మతాల సదస్సులో ఆయన ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చరిత్రాత్మక సందేశం ఇచ్చారు. అమెరికన్లు జనరల్‌గా లేడీస్ అండ్ జెంటిల్మెన్ అంటూ ప్రసంగం మొదలుపెడతారు. కానీ వివేకానంద... సోదర, సోదరీమణులారా (brothers and sisters) అంటూ ప్రసంగించి... అక్కడి వారందర్నీ ఆశ్చర్యపరిచారు. అన్ని మతాల సారమూ ఒక్కటేనని చెప్పడం ద్వారా సర్వమత సమానత్వాన్ని చాటిచెప్పారు. మతోన్మాద ప్రమాదాల గురించి కూడా ఆయన హెచ్చరించాడు. సమాజాన్ని ఉద్ధరించడానికి అనుసరించాల్సిన మార్గాలను ఆయన ఎన్నో చెప్పారు. అందుకే ఆయన యూత్ ఐకాన్ అయ్యారు. వివేకానంద 39 ఏళ్లు మాత్రమే బతికారు. ఎందుకో తెలుసా... బతికినంతకాలం ఆయన తన ఆరోగ్యాన్ని అస్సలు పట్టించుకోలేదు. భారతీయ గొప్పదనాన్ని చాటిచెప్పేందుకు చేసే ప్రయత్నంలో ఆయన ఎన్నో అనారోగ్యాల బారిన పడ్డారు. ఆయన గతించాక... ఆయన శరీరాన్ని పరిశీలించిన వారు... అదో రోగాల ఆలయం అని తెలిపారు. ఆయనకు 31 అనారోగ్యాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిలో మలేరియా, మైగ్రేన్, ఇన్సోమ్నియా, డయాబెటిస్, గుండె సమస్యల వంటివి కూడా ఉన్నాయి. ఓ కొవ్వొత్తిలా తాను కరిగిపోతూ... దేశం కోసం కృషి చేశారు కాబట్టే ఆయన యూత్ ఐకాన్ అయ్యారు. 1984 లో భారత కేంద్ర ప్రభుత్వం... వివేకానంద జయంతి దినం అయిన జనవరి 12ని జాతీయ యువత దినోత్సవం (National Youth Day) గా ప్రకటించింది. యూత్ ఐకాన్‌గా నిలిచేందుకు ఇంతకంటే ప్రేరణ ఎవరి నుంచి వస్తుంది? ఆయన జీవితాన్ని తెలుసుకునే వాళ్లకు టన్నుల కొద్దీ ఇన్స్పిరేషన్ వస్తుంది. అందులో డౌటే లేదు. ఆయన సందేశాలు, మాటలు, చేసిన పనులు అన్నీ ప్రేరణ కలిగించేవే.

ఈ సంవత్సరం స్వామి వివేకానంద 160 వ జయంతిని మనం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా స్కూళ్లలో ఎస్సే పోటీలు, క్విజ్ ల వంటివి నిర్వహించాలి. అలాగే వివేకానంద దేశానికి చేసిన సేవల్ని విద్యార్థులకు వివరించాలి. సాధారణంగా జనవరి 12 సంక్రాంతి శెలవులలో రావడంవలన వివేకానంద జయంతి పాఠశాలలలో జరుపుకోవడం జరగడం లేదు. అందుచేత శెలవులకు ముందో లేక తరవాతో 'యూత్ ఐకాన్ అయిన స్వామి జీవితం' నుండి విద్యార్థులు స్ఫూర్తి పొందే విధంగా ఉపాధ్యాయులు తగిన కార్యక్రమాలు నిర్వహించాలి.

....... **రవి గొట్టేటి**. ఎడిటర్.




సహజ వనరుల పరిరక్షణ మన అందరి బాధ్యతని జిల్లా విద్య శిక్షణ సంస్థ సైన్సు అధ్యాపకుడు షేక్ అల్లా ఉద్దీన్ పేర్కొన్నారు. డిసెంబర్ 14న నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే సందర్భంగా డైట్ లో 'సహజ వనరుల పరిరక్షణ అందరి బాధ్యత' అంశంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనకు సహజ సిద్ధంగా లభిస్తున్న వనరులను పొదుపుగా వాడుకుంటూ, పరిరక్షించుకోవాలన్నారు. వాటిని ప్రాముఖ్యతను విద్యార్థులకు ఆయన వివరించారు.



ICT అధ్యాపకుడు, పర్యావరణ కార్యకర్త గొట్టేటి రవి మాట్లాడుతూ సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశార్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలని అన్నారు. 2001లో ఇంధన సామర్థ్య సంస్థ (బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ: బీ.ఈ.ఈ) భారతదేశ ఇంధన పరిరక్షణ చట్టాన్ని అమలు చేసింది. బీ.ఈ.ఈ. అనేది ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి విధానాలు, వ్యూహాల అభివృద్ధిలో భారత ప్రభుత్వానికి సహాయపడే ఒక రాజ్యాంగ సంస్థ. ఇంధనం వృధాగా పోకుండా ఉండాలంటే పాటించాల్సిన స్ట్రాటజీలను B.E.E. గవర్నమెంట్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటుంది. ప్రతి సంవత్సరం ఈ రోజున దేశవ్యాప్తంగా ఇంధన ఆదా గురించి చర్చలు, సమావేశాలు, డిబేట్లు, వర్క్‌షాప్‌లు, పోటీలు మొదలైన ఈవెంట్లు పెద్ద సంఖ్యలో జరుగుతాయి అని అన్నారు. B.E.E. భారతదేశంలో 2001లో ఇందన పొదుపు చట్టం లేదా ఎనర్జీ కన్జర్వేషన్ యాక్ట్‌ను అమలు చేసిందని, ఈ చట్టం ఇంధనం పొదుపు, ఇంధన సామర్థ్యం ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలలో అవగాహన పెంచుతుంది. ఇంధన సామర్థ్యం, పొదుపులో భారతదేశం సాధించిన విజయాలను సామాన్య ప్రజానీకానికి




ప్రదర్శించడమనేది కూడా ఈ దినోత్సవం పెట్టుకున్న మరొక లక్ష్యం అని, ఎనర్జీ కన్జర్వేషన్ అంటే అందుబాటులో ఉన్న వనరులను తెలివిగా ఉపయోగించడం లేదా సమర్థవంతమైన పద్ధతుల ద్వారా ఇంధన వృధాను నిరోధించడం కోసం మొత్తం దేశంలో చర్చలు, సమావేశాలు, డిబేట్లు, వర్క్‌షాప్‌లు, పోటీలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం, ఇంధన ఆదా ప్రక్రియను ప్రోత్సహించడం ఈ జాతీయ దినోత్సవ ముఖ్య లక్ష్యం అని ఆయన చాత్రోపాధ్యాయులకు తెలియజేసారు.



వ్యక్తిగతంగా దైనందిన జీవితాలలో ఇందన పొదుపు పై అవగాహన తో ప్రవర్తించాలని, పెట్రోల్, విద్యుత్తు, నీరు వాడకంలో పొదుపు పాటించాలని హితవు పలికారు. అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



# Is Listening that can change your life?

........ Surya Prakash Susarla,
S.A. (English), ZPHS, K.P.Puram, Yelamanchili.

The importance of listening can't be overstated. Listening is a key component of effective communication skills. Regardless of the type, listening is key to understanding what other people are really trying to say. Without listening, it's easy to get something wrong and make ambiguous statements.



On the other hand, when you actively listen, you can fully communicate with someone else. Listening is the most important part of communication. That is because it allows you to come up with a substantial and meaningful response. You can pick up on subtleties you wouldn't have otherwise, especially with body language.

While learning to communicate what you want to say, listening skills are just as crucial for communication important, not only can it help you process information on different levels, but it can also help you build relationships with others. That's why listening goes deeper than any other skill in the learning process.

It's also much more than listening to the words someone else is saying.

Let's discuss the various types of listening and why listening is important for helping you advance your learning process.

Communication is an important soft skill. According to LinkedIn's 2019 Global Talent Trends report, 80% of Educators say that soft skills are increasingly important to child's success.

Listening is also important for productive collaboration.

According to the same LinkedIn report, collaboration is the third most important soft skill present Education system need.

Imagine trying to collaborate if you can't actively listen to your students. Information gets lost, and misunderstandings occur in the Teaching Learning Process.

Listening is crucial if you want to learn effectively. Without Focused listening, it can be easy to miss small details that make a difference in your learning.

Modern research tells us about 7 types of Listening Skills. They are as follows.

- ***Informational listening***
- ***Discriminative listening***
- ***Biased listening***
- ***Sympathetic listening***
- ***Comprehensive listening***
- ***Empathetic or therapeutic listening***
- ***Critical listening***

Let's explore these skills and why they matter, and what they can look like.



***Informational Listening Skills***

Informational listening is a type of wholistic listening that requires the listener to interpret verbal and non-verbal cues to learn. Students in a class are often in informational listening mode Knowledge of Vocabulary. The more words we know, the more we can Concentration. We must know that in order to concentrate, we need to be Memory. With good memory, we can recall experiences and information.

***Discriminative listening***

Discriminative listening is a process of hearing but not listening. In contrast, comprehensive listening is a style of listening rather than just hearing. For example, it identifies a boy and a girl based on the sound of the voice. It is all about assuming meaning from the tone and body language. Discriminative listening refers to translating sounds into words and sentences.

***Biased listening***



Biased listening is also known as Focused listening. Students who use Focused listening will only listen for information that they specifically want to listen. On the other hand, the learner listens to instructions or main points but not in detail. Hence, there may be some distortion of facts because the person listening isn't fully in tune with what the speaker wishes to communicate.

***Sympathetic listening***



Sympathetic listening is driven by emotion. Instead of focusing on the message spoken through words, the listener focuses on the feelings and emotions of the speaker. This is done to process these feelings and emotions. Sympathetic listening is crucial if you want to build a deeper understanding with your students. As a result, you can offer your support and sympathize with their situation.

***Comprehensive listening***

Comprehensive listening requires language skills. This type of listening is usually developed in early childhood. Students use comprehensive listening to understand what the Teacher is saying using words.

Several other types of listening build on comprehensive listening. During the classroom Teaching process, a combination of comprehensive and discriminative listening is very essential to understand the information given by the Teacher.

***Empathetic or therapeutic listening***

Empathic listening is about paying attention and being responsive while listening to someone. Compassion is at the heart of empathic or empathetic listening. A Teacher must be an empathic listener both in his personal and professional life. Being a teacher, you must understand the mood and delinquency of the child and also the learning environment of the learner as well.

***Critical listening.***

Critical listening is the process a listener goes through using careful, systematic thinking and reasoning. When you're using critical listening, there are 5 specific critical listening skills: 1. Assessing the strength of student that define his inputs, and outputs. critical listening helps the Teacher to decide on what is the most appropriate Method of Teaching.



Learn all types of these listening to improve your Classroom Teaching Process a Pathway to Professional success. One type of listening isn't better than the other. Instead, these seven types of listening work together to help you better understand your student as well as your potential in handling the students for making their learning process easy become an active listener.

*Adopted from "How young children Listen and Learn" by Erin Eatough*




డిసెంబర్ 30వ తేదిన విశాఖపట్నంలో విశాఖ వేలి స్కూల్ నందు విశాఖ జిల్లా మండలాల విద్యాశాఖాధికారుల, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ ఎ.మల్లికార్జున ఐ.ఏ.ఎస్. వారి అధ్యక్షతన జరిగింది. 2023 ఏప్రిల్ లో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరిక్షలలో శత శాతం ఉత్తిర్ణత సాధించుటకు కృషి చేయాలని ఆయన అన్నారు. నాటి సమావేశంలో జిల్లా కామన్ పరిక్షల బోర్డు తరారుచేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా విధ్యాశాఖాధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ సమావేశం ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీవారం విద్యార్థుల ప్రగతిని మదింపు చేస్తూ బోధన కొనసాగించే లాగున ఉపాధ్యాయులు తగు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు కోసం ఉన్నత పాఠశాలలలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు వివరించారు. *

## Do something today that your future self will thank you for…



It was 2021, it has been a tough year for everyone and we needed to stay at our homes because of curfew. Everyone was busy with their personal works but the students got a chance to enjoy their free time, "Everyday is a chance to get better" so I have decided not to waste my time. I have thought of doing many kinds of works but I am personally interested in Arts & Crafts. As we know there are many kinds of arts and I stated working on "Mandala Art". Its all about finding peace in the symmetry of the design and of the universe.

Even though Mandala Art is difficult and time taking, I gave it a try with a reference from YouTube. It took really 6 hours to complete the first piece. It inspired me to draw something like this and I get to know that I am capable only when I tried. So, if you think that you can't do something then give it a try first. No matter the result and if you do not then the moment will be gone and will never come back….



While doing or something new no one will encourage or support you but they will definitely criticize you. In my life I have one best person who always supports me in all my attempts is my father. He always pats me when my confidence is low.



He says. "Be yourself, because an original is worth more than a copy. I thank my father for inspiring me. Finally, I conclude, that… Productivity is never an accident. It is always the result of commitment to excellence, intelligent planning and focused effort. ….!

…. ***Shaik Latheefa***, D.El.Ed., II year.
Govt. DIET, Bheemunipatnam.*





# స్టేట్ అసెస్మెంట్ సెల్ రిక్రూట్మెంట్ – 2022





స్టేట్ అసెస్మెంట్ సెల్ రిక్రూట్మెంట్ 2022 పరీక్ష స్థానిక ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ నందు డిసెంబర్ 11 ఆదివారం జరిగింది. ఈ పరీక్షకు 34 మంది అభ్యర్థులకు గాను 17 మంది హాజరయ్యారు. పూర్వ ప్రాథమిక స్థాయి పరీక్ష ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విషయ నిపుణులు పరీక్ష 10. 30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గం. వరకు నిర్వహించడమైనది ఈ పరీక్షకు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ గారు చీఫ్ సుపరింటెండెంట్ గా వ్యవహరించారు. రాష్ట్ర పరిశీలకులుగా ఎస్సీఈఆర్టీ నుంచి శ్రీ దండె పాల్ గారు హాజరైనారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి శ్రీ S. రమేష్, శ్రీ P. భాస్కర్ రావు గార్లు ఇన్విజిలేటర్ గా వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

.....షేక్ అల్లాఉద్దీన్ *

## JOINT COLLECTOR VISITED D.I.E.T. HOSTEL





The Joint Collector Sri K.S. Viswanadhan, IAS has visited the Govt. D.I.E.T. hostel and observed the land in possession of DIET to plan for further construction of buildings for the purpose of DIET and other Educational Institutes. The RDO, Bheemunipatnam, The Tahsildal, Bhemunipatnam, the District Educational Officer, Visakhapatnam Smt. L. Chandrakala, The APC SAMAGRA, Visakhapatnam Sri. B. Srinivas, the Principal, DIET, U. Manikyam Naidu and the staff of DIET Sri. L. Sudhakar. G.G.S. Nageswra Rao, Sri. Sk. Alla Uddin. Sri. G. Ravi have participated in the programme.

..... *B. Nagarjuna* II Year*

# భీమిలి సాగర తీర పరిశుభ్రత



**The beach cleaning** programme, which is conducted on



every first Sunday in different beaches in GVMC area, is held on Saturday 31.12.2022 in Bheemunipatnam beach.



This is a voluntary programme. Various Voluntary organizations, DIVIS company personnel, Lecturers and Students from various Educational institutes like D.I.E.T., Engineering Colleges, Degree colleges, KGBV, local organizations have participated in the programme.



The programme is inaugurated by the Joint Collector sri K.S.Viswanadhan, IAS. The other officers attended are The RDO, Bheemunipatnam, the District Educational Officer, The Additional Project Coordinator, SAMAGRA,



Principal D.I.E.T., G.V.M.C. Zonal Commissioner, Tahsilar, MDO and the the employees of various organizations have participated in the beach cleaning programme.





The D.I.E.T. Faculty, student teachers have participated. The programme is conducted from 7 A.M to 8.30 AM.





*....B. Nagarjuna,*
II Year Student Teacher

# అజాదీకా అమృత్ మహోత్సవం లో భాగంగా రెండు రోజుల డి.డి.ఆర్. కార్యాశాల



డిసెంబర్ 23, 24 తేదీలలో ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం నందు జిల్లా డిజిటల్ రేపోసిటరి తయారి కార్యశాల ప్రారంబించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీమతి ఉమా నండూరి జాయింట్ సెక్రెటరీ AKAM , Ministry of culture, Govt of India, ప్రత్యేక అతిధిగా డైట్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ U. మాణిక్యం నాయుడు గారు విచ్చేశారు.




ఆజాదీకా అమృత్ మహోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Centre for Cultural Resources and Training (CCRT) ద్వారా భీమునిపట్నం నందలి జిల్లా విద్యా శిక్షణ సంస్థలో మొదటి సారిగా జరిగింది.



ఉత్తరాంధ్ర జిల్లాలలో వెలుగులోకి రాని స్వాతంత్ర సమరయోధులు, చారిత్రాత్మక కట్టడాలు, చారిత్రాత్మక వ్యక్తులు, విశేషమైన సంస్కృతి, తదితర అంశాల ప్రాశస్త్యాన్ని డిజిటల్ రూపంలో రూపొందించి డిజిటల్ డిస్టిక్ రెపోసిటరి తయారుచేయడంలో శిక్షణను అందించారు. అమృత మహోత్సవం కింద ప్రాజెక్ట్ భారతీయ సంస్కృతి మరియు సంస్కృతి ఈ కార్యక్రమంలో శ్రీ Y చంద్రశేఖర్ consultant . శ్రీమతి సౌందర్య కౌశిక్ ఫీల్డ్ ఆఫీసర్ , సోమిశెట్టి సరళ మరియు kvss ప్రసాద్ రీసోర్స్‌పర్సన్స్ గా వ్యవహరించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి వివిధ రంగాల ప్రతినిధులు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీ SK . అల్లావుద్దీన్, G.G.S. నాగేశ్వరరావు, జె. మాదవి . సారిపల్లి త్రినాధరావు, తదితర అద్యాపకులు పాల్గొన్నారు.

*....షేక్ అల్లా ఉద్దీన్*






# ROUND UP రౌండప్ -2022 క్విజ్






2022 సంవత్సరంలో జరిగిన సంఘటనల సమాహారంతో క్విజ్ కార్యక్రమం ను జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం 2022 చివరి రోజు అయిన జనవరి 31న



రౌండ్ అప్ 2022 క్విజ్ కార్యక్రమము రవి గొట్టేటి గారి కార్య నిర్వహణలో త్రినాధ్ సారిపల్లి క్విజ్ మాస్టర్ గా మరియు శ్రీమతి మహాలక్ష్మి గారు సహాయ సహకారముతో కార్యక్రమము దిగ్విజయంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అద్భుతంగా జరిగింది.



జూనియర్ మరియు సీనియర్ ఛాత్రోపాద్యాయులను గ్రూపుకి ఏడుగురు చొప్పున 14 గ్రూపులుగా విభజించి రెండేసి రౌండ్లలో మార్కులు పొందని గ్రూపులను ఎలిమినేటర్ చేస్తూ, నిర్వహించిన క్విజ్ లో చివరి రౌండ్ కు మూడు గ్రూపులు నిలిచాయి. వీరిలో విజేతలుగా యమ్. రేవతి సారధ్యంలోని 14వ గ్రూపు ప్రధమ స్థానంలో నిలిచారు.




బి. నాగార్జున సారధ్యంలోని 2 వ గ్రూపు రెండవ స్థానంలో నిలిచారు.



విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ప్రిన్సిపాల్ గారి యొక్క చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది.






పిల్లలలో లేఖన సంసిద్ధత పెంచడానికి మొదటిగా వారి చేతి కండరాలను సాధన చేయించే కార్యక్రమం చేయాలి.



దీనికై ఒక రోజు పాఠశాలకు చెరువు మట్టి, బంక మట్టి తెప్పించి, పిల్లలతో వాటిని నీటితో కలిపి పితికించి రకరకాల మట్టి బొమ్మల ఆకృతులను చేయించాలి. ఆ తర్వాత పిల్లల చేత వ్రాసే సాధనములైన బలపం, పెన్సిల్, కలము పట్టుకోవడం నేర్పాలి. ఆ పిదప ఆ బలపం, పెన్సిల్, కలముతో పిల్లలకు నచ్చిన విధముగా రకరకాల గీతలను గీయించాలి. తద్వారా రాసే సాధనాన్ని పట్టుకొని గీతలు గీసే సామర్థ్యాన్ని పెంచుకుంటారు. ఆ తర్వాత రోజున వ్రాసే సాధనం తో వాళ్లకు ఇష్టమైన తినుబండారాల ఆకృతులను గీయమని ప్రోత్సహించాలి. తద్వారా వారు వివిధ రకాల తినుబండారాల ఆకృతులను గీయగలుగుతారు. ఆ తర్వాత దినమున నియత ఆకృతులు, ఉదాహరణకు గుండ్రముగా సున్నాను గీయించే అలవాటు చేయాలి. ఈ ప్రక్రియను సుమారుగా రెండు దినములు చేయించాలి ఎందుకంటే తెలుగు అక్షరాలు గుండ్రంగా ఉంటే బహు సుందరముగా ఉంటుంది. కాబట్టి ఈ పనులను చేయించిన అనంతరం తెలుగు వర్ణమాలలోని అక్షరముతో కూడిన టికెట్స్ తో జల్దీ ఫైవ్ ఆటను ఆడించాలి.



ఈ ఆట ఆడేందుకు కావలసిన వర్ణమాల చాటు వర్ణమాలలోని ఒక్కొక్క అక్షరముల అట్ట ముక్కలు మరియు ఆ అక్షరంతో వచ్చే బొమ్మలను ప్రదర్శించాలి. ప్రదర్శిస్తూ హౌసీ ఆటను ఆటలా ఆడించాలి. అంతేగాని పిల్లలకు అక్షరాలు నేర్పుతున్నామని భావనను కలిగించకూడదు.



ఈ విధముగా రోజు తప్పించి రోజు ఒక వారం రోజులపాటు ఖాళీ సమయాలలో ఆడిస్తూ పిల్లల చేత వర్ణమాల అక్షరాల పాటలను పాడిస్తూ సాధన చేయించాలి. ఈ సాధనలో ప్రయోజనం ఏమిటంటే వర్ణమాలలోని అక్షరాలను జల్దీ ఫైవ్ ఆట ద్వారా నేర్చుకొని అక్షరాలను గుర్తించగలుగుతారు. వాటిని స్పష్టముగా చదవగలుగుతారు. ఈ విధానము ద్వారా అక్షర ఆకృతులు పిల్లల మెదడులో దృఢంగా ముద్రించి బడతాయి.



*.....పి. విష్ణు వర్ధన్.*

# AKAM- Exhibition In Bheemunipatnam





A 2 day exhibition is organized on 27.12.22 and 28.12.22 in Bheemunipatnam in association with Central Bureau of Communication, Ministry of Information and Broadcasting, Government of India as a part of Azadi Ka Amrit Mahotsav.



The Exhibition is inaugurated by the MLA, Bheemunipatnam, Sri M.Srinivasa Rao. Officials from the ministry have organized the exhibition. In this connection stalls are organized by Woman and Child Welfare department, MGNREG scheme, Ministry of Tourism, Department of Health etc. Details about various schemes, freedom fighters life histories, are displayed for public. Students from various colleges and institutes have observed the stalls. Residents in around of Bheemunipatnam have also watched the stalls. Literary competitions are conducted in this regard.



D.I.E.T. Students have observed the stalls and noted down their observations. Stalls related to health, nutrition, tourism development, Rural Employment schemes are exhibited. As a part of



this Drawing/Painting competition is conducted in D.I.E.T. for D.El.Ed., students. 30 students have participated in the competition. The prize winners are as follows: I Prize Winner: Sk. Lathifa, II year, II Prize Winner: P.Swapna Durga, II year , III Prize winner: P.Pavithra, I year. The Principal and the DIET faculty congratulated the winners.

*….. M. Chandrika,* I Year.



**DIET faculty acting as Judge for English exhibits in GIRI VIGNANA SAMBARALU, PADERU.**

The DIET faculty sri G.G.S. Nageswara Rao, has acted as one of the 2 judges along with the Lecturer in English SMT. K. Rajani, G. J. College, Paderu and observed nearly 100 exhibits in English in different themes exhibited by GTWAH Schools, Ekalavya Gurukulams, KGBVs, ZPHS, GHS and other school students from the ITDA Paderu jurisdiction on 29.12.22 organised in GTWAHS(G), Talarisingi, Paderu as a part of GIRI VIGNANA SAMBARALU, conducted in December every year on the invitation of the District Educational Officer, A.S.R. district Dr. P.Ramesh.

# సామాజిక ఉద్యమకారిణి

ఆధునిక భారతదేశంలోనే స్త్రీలకు, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం లేని రోజుల్లో విద్య నేర్చుకొని, ఆ విద్యను పదిమందికి నేర్పించి, సమాజంలో స్త్రీలు అన్నిరంగాల్లో ముందుండాలని, స్త్రీలు చదవగలరు, రాయగలరు, పోరాటం చేయగలరు అని నిరూపించిన దార్శనికురాలు 'సావిత్రిబాయి పూలే'. మహారాష్ట్రలో శూద్రకులంలో సావిత్రి బాయి పూలే 3.1.1831 న జన్మించారు. భర్త, మహాత్మా జోతిరావ్ పూలే ఆధునిక భారతదేశంలో 'మహాత్ముడు'. శూద్రులు అతిశూద్రుల హక్కులకొరకు నిరంతరం ఉద్యమించిన పోరాటయోధుడు. సావిత్రి బాయి పూలేకు 9 సంవత్సరాల వయస్సు అప్పుడే వివాహం అయింది జోతిరావ్ పూలేతో.

స్త్రీ స్వాతంత్ర్యమునకు అనర్హురాలు. (మనుస్మృతి 5 147, 148) స్త్రీకీ ఏ స్వతంత్ర్యంలేని రోజుల్లోనే జోతిరావ్ పూలే భార్య సావిత్రి బాయిపూలే ఎన్నో సామాజిక కార్యక్రమాలు, సాంఘిక విప్లవాలు జరిపింది. శూద్రులకు అతిశూద్రులకు, చదువు చెప్పడానికి వెళ్ళేటప్పుడు ఎన్నో అవమానాలను ఎన్నో సంఘటనలను ఎదుర్కొంది. అయినా సావిత్రిబాయి పూలే పోరాటం వదలలేదు. ఏ సభ్య సమాజం సంకెళ్ళు విధించిందో ఆ సంకెళ్ళు తెంపి, స్త్రీల విద్యకోసం, హక్కులకోసం, స్వేచ్ఛకోసం నిరంతరం ఉద్యమించింది. స్త్రీలకు విద్య ఎందుకు? అని హేళనచేసిన వారికి సరైన బుద్ధిచెప్పింది సావిత్రి బాయి పూలే. భారతదేశంలో శూద్రకులంలో పుట్టిన స్త్రీ చదవడమంటే మామూలు విషయంకాదు. కరడుగట్టిన మనుస్మృతి భావజాలంతో, స్త్రీలు భర్త చెప్పుచేతల్లోనే వుండాలి. స్త్రీలు వంట ఇంటికే పరిమితం, భర్త చనిపోయే చితిమంటలో వేయడం లాంటి, మూఢాచారాలు రాజ్యమేలే రోజుల్లో శూద్ర, స్త్రీ ఇంతటి చదువుచదివింది అంటే మాటలు కాదు. అతి శూద్ర కులంలో స్త్రీలకు చదువు చెప్పడం కొరకు, ఇండ్లకు వెళ్ళిరావడం, వారిలో చైతన్యం నింపడం, చదువు అవసరం తెలపడం లాంటివి సావిత్రిబాయి పూలే చేస్తూవుండేది. భర్త జోతిరావ్ పూలేతో పాటు, సావిత్రి బాయి పూలే కూడా ఎన్నో మహాపోరాటాలలో పాలుపంచుకుంది.



( 3 న సావిత్రిబాయి ఫూలే జయంతి)

జోతిరావ్ పూలే 1848లో శూద్రులకు అతి శూద్రులకు పాఠశాల ప్రారంభించినప్పుడు, సావిత్రిబాయి పూలే స్కూలులో పిల్లలకు పాఠాలు బోధించేది. ఈ స్కూలులో భారతదేశంలో శూద్రులకు అతిశూద్రుల కొరకు స్థాపించిన మొట్టమొదటి స్కూల్. సావిత్రి బాయి పూలే శూద్రులకు అతిశూద్రులకు విద్య నేర్పించడం విన్న, చూసిన అగ్రవర్ణంవారు ఒక్కసారి సావిత్రిబాయి పూలే మీద బురదచల్లి, రాళ్ళువిసిరి, అనరాని మాటలు అని, తిట్టులు తిట్టి, అవహేళన చేసారు. విద్య అతిశూద్రులకు అనర్హం. వారికి చదువు నేర్పడం మహాపాపం అనీ, నువ్వు పాపం చేస్తున్నావు అనీ సావిత్రిబాయి పూలేను అవమానించారు. అయినా ఆ మహాత్మురాలు పోరాటం ఆపలేదు. భర్త చేసిన పోరాటం, ఏ సమాజ మార్పు కోసం, ఇల్లువదలి, సుఖసంతోషాలు వదిలి వచ్చారో ఆ కార్యం నెరవేరేవరకు ఈ పోరాటం ఆగదు అనుకొని జోతిరావ్ పూలేతో పాటు ఉద్యమం చేసిన స్త్రీ ఎవరైనా వున్నారంటే అది సావిత్రిబాయి పూలేనే.

శూద్రులు అతిశూద్రులనే కాకుండా బ్రాహ్మణ స్త్రీలను కూడా ఆదరించింది. బ్రాహ్మణకులంలో భర్తచనిపోయిన తరువాత భార్యను చితిమంటలోనే వేసే వాటిని నిరసించింది. అగ్రవర్ణ వితంతువులను చేరదీసి వారికి కొత్త జీవితాలను ఇచ్చారు. సావిత్రిబాయి పూలే, జోతిరావ్. ఇవి ఏవికూడా కొంతమంది అగ్రవర్ణం వారికి నచ్చక వీరిపై ఎన్నో నిందలు, దాడులు జరిపారు. అయినా వీరి వ్యక్తిత్వం ముందు అవి, ఏవీ కుదరలేదు. ఇదే సమయంలో వితంతువులకోసము, వారి పిల్లల కోసం, జోతిరావ్ శరణాలయాలను స్థాపించాడు. దీనిలో కూడా సావిత్రిబాయి ఫూలే సేవలు చేసింది. వితంతువులు ప్రసవానికి ఇక్కడికే వచ్చేవారు. ఇదికూడా అగ్రవర్ణం వారికి నచ్చక ఈ పనికూడా జోతిరావ్ చేసివుంటాడని మండిపడ్డారు. జోతిరావ్ ఫూలే 1873లో సత్యశోధక సమాజం ఏర్పాటు చేస్తే, భర్తతో పాటు సమాజసేవలో పాల్గొంది సావిత్రిబాయి ఫూలే. సత్యశోధక్ సమాజ్ 1876 77, 1896 97 మహారాష్ట్రలో సంభవించిన కరవుకాటకాల సమయంలో ఈ సత్యశోధక్ సమాజ్ చేసిన సేవ, ముఖ్యంగా సావిత్రిబాయి పూలే చేసి న సేవ ఎవరూ మరువరు. శూద్ర అతిశూద్ర కులంలోనే కాదు. భారతదేశం, ప్ర పంచంలోనే ఇంత సేవచేసిన మాతృమూర్తి మహాత్మురాలు మనకు కనబడదు.

భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, మొట్టమొదటి సామాజిక ఉద్యమకారిణి, మొట్టమొదటి రచయిత్రి సావిత్రిబాయి పూలేనే. ఎన్నో రచనలు, కవితలు, కావ్యాలు రాసి మూఢనమ్మకాలను బద్దలు చేయడానికి పూనుకున్న పుణ్యాత్మురాలు సావిత్రిబాయి ఫూలే. జోతిరావ్ ఫూలే అనారోగ్యంతో 1890 లో మరణించిన, భర్త చేపట్టిన కార్యక్రమాలను చేపడుతూ ఎన్నో సేవలు చేసింది. సావిత్రిబాయి పూలే ప్లేగ్ వ్యాధి బారిన పడినవారికి సేవలు చేస్తూ, సావిత్రిబాయి పూలేకు కూడా ఆ వ్యాధి సోకింది. అయినా ప్రాణాలులెక్క చేయకుండా సేవా కార్యక్రమంలో పాల్గొంటూ స్త్రీలకు ఆదర్శంగా నిల్చింది. ఈ రోజుల్లో కొద్దిగా సేవచేసి బిరుదులు పెట్టుకునేవారు ఆలోచించాలి.

ప్లేగ్ వ్యాధి వారికి సేవచేస్తూ ఆ వ్యాధి సోకి సావిత్రిబాయి పూలే 10.3.1897 న మరణించింది. స్వాతంత్ర్యం రాని రోజుల్లోనే, కులాధిపత్యాలు ఏలే రోజుల్లోనే, స్త్రీలకోసం, సమానత్వం కొరకు, ప్రజలసేవకై ప్రాణాలు సలిపిన త్యాగమూర్తుల జోతిరావ్ పూలే సావిత్రిబాయి పూలేకు భారతరత్న బిరుదులు ఇచ్చి గౌరవించవలసిన పాలకవర్గాలు మరిచినాయి. రాజకీయ నాయకులు, మేధావులు, రచయితలు, ప్రజాప్రతినిధులు మాట్లాడకపోవడం, అడగకపోవడం, సిగ్గుచేటు, దారుణం. ఇప్పటికైనా ఆలోచించండి మేధావులారా.

*- తంగిరాల సోని (తేరు)*

## DIET faculty acted as Protocol Officer for the Transit halt of the Honourable Minister for Education, Skill Development & Entrepreneurship, Government of India, Sri Dharmendra Pradhan

Sri G.G.S. Nageswara Rao, as ordered by the District Educational Officer Smt. L. Chandrakala, has acted as Protocol Officer from the Department of School Education, Government of A.P. along with a Central Government Officer, Dr. Siva Subramanyam, Professor from IIM, Visakhapatnam on the early hours of 19.12.22 to the Honourable Minister for Education, Skill Development & Entrepreneurship, Government of India sri Dharmendra Pradhan on his way from Koraput in Orissa to New Delhi.

The Union Education Minister has reached in the early hours of 19.12.22 at 2.40 AM by the Kirandul- Visakhapatnam Express. He has halted in the Railway Guest House, Visakhapatnam and headed to the airport around 7.30 AM. During this transit halt the DIET faculty has got an opportunity to act as protocol officer.






# విజ్ఞాన దాయకంగా జాతీయ గణిత దినోత్సవం

లెక్కల్లో అపర మేధావి అయిన రామానుజన్ జయంతి ని జాతీయ గణిత దినోత్సవంగా డైట్ నందు డిసెంబర్ 22న నిర్వహించడమైనది.





నిత్య జీవితంలో గణిత ప్రముఖ్యతను గురించి ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ రామానుజన్ గణిత మేధో
.
సంపత్తి గురించి వివరించి, గణితం పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.



మధ్యాహ్నం ఛాత్రోపాధ్యాయులు గ్రూపుల వారిగా తాము రూపొందించిన వివిధ గణిత ప్రాజెక్టులను, గణిత క్రీడలను ప్రదర్శించారు. భీమునిపట్నంలోని వివిధ



స్కూల్స్ నుండి విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించారు.





ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గొట్టేటి రవి, జె.మాధవి, షేక్ అల్లాఉద్దిన్, ఎస్. త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.



## Orientation to the heads of CBSE affiliated schools in A.P.








A 2-day state level orientation has been conducted for the Prospering Resource Persons (P.R.P.) picked from the State Education department & heads of Central Board of Secondary Education (CBSE) affiliated schools in Vijayawada on 15.12.22 & 16.12.22. Officials from CBSE, Delhi and from the officials of Regional Center, Chennai has given the orientation to the identified P.R.P.s. The items of discussion are the affiliation process, Registration process for X & XII class board examinations apart from the academics and skill education offered by CBSE.



The entire affiliation and registration process is done through online mode with minimum human intervention through the online portal SARAS. The functioning of the portal, the care and precautions to be taken while uploading the data and required documents for fresh affiliation, renewal of affiliation, change of location etc. Everything is transparent and circulars from time to time are available in the CBSE website. Hence the heads are suggested to register their mail id and mobile number to which the circulars are sent by the board. The choice of papers for X class and XII class are also discussed in detail. In consonance with the NEP 2020, CBSE has developed skill education modules for the middle school students. The state level programme has been organized by SIEMAT and SAMAGRA. The Commissioner of School Education Sri. S. Suresh and SIEMAT director Sri. V.N. Mastanaiah have offered their valuable suggestions to the participants. Resource Persons from CBSE has conducted all the sessions in a befitting manner.

The accommodation, training venue, food and logistics are excellent. Sri L. Sudhakar and Sri. G.G.S. Nageswara Rao have attended along with the Principals of KGBVs, Bheemili and Padmanabham have attended from the State Education department for the training programme. Principals of 10 CBSE affiliated schools from Visakhapatnam has also attended for the training programme.

The district Level orientation to the heads of the CBSE affiliated schools is organized in 2 spells. In the Erstwhile Visakhapatnam district, the training programme is organized in 3 venues in Visakhapatnam, Anakapalli and in Paderu on 28.12.22 and 29.12.22. The principals and one senior teacher from the selected CBSE affiliated schools have attended the training programme. The DIET faculty, Principals of KGBVs and the CBSE affiliated schools have acted as Master Trainers for the district level training programme under the supervision of the concerned District Educational Officers, D.I.E.T. Principal, Dy. Educational officers. The Additional Project Coordinator and the sectoral officers of the SAMAGRA have coordinated the programme.

# ఉత్సవంగా ట్యాబుల పంపిణి కార్యక్రమం






ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత బైజుస్ ట్యాబుల పంపిణి జిల్లా స్థాయి కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఆనందపురం నందు డిసెంబర్ 21 న జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ డా. ఏ. మల్లికార్జున ఐ.ఎ.ఎస్. గారు అధ్యక్షత వహించగా, భీమునిపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జిల్లా అధికారులతో పాటుడైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు.మాణిక్యం నాయుడు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై. జగన్ మోహన రెడ్డి గారి జన్మదినం సందర్భంగా బాపట్ల జిల్లా యడ్లపల్లిలో జరిగిన కార్యక్రమం లైవ్ ప్రత్యక్ష ప్రసారం ను ఆనందపురంలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించడం జరిగింది. ఇక్కడి పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని ఉన్నత, ప్రాధమికోన్నత పాఠశాలల 8 వ తరగతి విద్యార్థులకు గౌరవనీయ, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ గార్లు ట్యాబులుఅందజేశారు. ట్యాబుల పనితీరును శాసనసభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారెకి, గౌరవ జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున గారికి డైట్ ఐసిటి అధ్యాపకులు గొట్టేటి రవి వివరించారు.



విద్యార్థులకు ట్యాబు వాడే విధానంను అవగాహన పరిచారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ప్రదర్శన సాంకేతిక అంశాలను ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమం ఆద్యంతం జిల్లా విద్యాశాఖాదికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ గారు, అడిషినల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ బి. శ్రీనివాసరావు గారు నడిపించారు.



కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ శ్రీ రఘు వర్మ గారు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల హెచ్.యమ్. కమిటి సభ్యులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



డిసెంబర్ 22 న విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోటగరువులో గౌరవ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీమతి విడుదల రజని గారి చేతులమీదుగా ట్యాబుల పంపిణి జరిగింది.



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నందు జరిగిన ట్యాబుల పంపిణి కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి శ్రీ డి. రమేశ్ గారితో పాటు డైట్ అధ్యాపకుడు శ్రీ జిజీస్ నాగేశ్వర రావు గారు పాల్గొన్నారు.



# తరగతి గది బోధన పరిశీలన పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ




డిసెంబర్ 12 నుండి 21 వరకు జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో తరగతిగది బోధన పరిశీలన పై ప్రధానోపాధ్యాయులకు తొమ్మిది రోజులు



పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రపంచ బ్యాంకు సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సాల్ట్ కార్యక్రమంలో భాగంగా తరగతి గదిలో బోధనలో ఉపాధ్యాయుల విద్యార్థుల ప్రవర్తనను



పరిశీలించే నిమిత్తం నాలుగు అంశాలైన టైమ్ ఆన్ లర్నింగ్, క్లాస్ రూమ్ కల్చర్, ఇన్స్ట్రక్షన్, సోషియో ఎమోషనల్ స్కిల్స్ అనే నాలుగు అంశాలలో, పది ఎలిమెంట్లపై, 29 ప్రవర్తన రీతులపై, వాటిని పరిశీలించే విధానాలపై ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది.





ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 12న కోర్సు డైరెక్టర్, డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు ప్రారంభించారు. శ్రీ గొట్టేటి రవి, శ్రీ సారిపల్లి త్రినాధరావు లు మాస్టర్ ట్రైనర్సు గా వ్యవహరిస్తూ, ఆసక్తి దాయకంగా, విజ్ఞానదాయకంగా శిక్షణా కార్యక్రమాన్ని నడిపించారు.



శిక్షణలో ఎనిమిదవ రోజు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, లీడర్స్ ఫర్ ఈక్విటి సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ మధుకర్, టెక్నికల్ స్టేట్ అబ్జర్వర్ శ్రీ గోపి శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి, టీచ్ టూల్ లో తమ అనుభవాలు వివరించారు. శిక్షణలో ఆరవ రోజు మరియు ఎనిమిదవ రోజులలో శిక్షణార్థులకు జరిగిన రిలైబుల్ పరీక్షలో శతశాతం ఉత్తీర్ణత సాధించారు.



చివరి రోజు భీమునిపట్నం లోని పాఠశాలలకు తరగతి గది బోధన ప్రాక్టికల్ పరిశీలనకై సందర్శించి, తమ

పరిశీలనలను టీచ్ టూల్ యాప్ లో సబ్మిట్ చేశారు. శిక్షణ కార్యక్రమంలో భీమిలిపట్నం, ఆనందపురం, పద్మనాభం



మండలాల ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం ఫలవంతంగా ఉపయుక్తంగా జరిగిందని శిక్షణార్థులు తమ సంతోషం వ్యక్తపరిచారు.







********

# ఎయిడ్స్ నివారణ దినోత్సవం



ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశిక్షణ సంస్థ భీమునిపట్నం అధ్యాపకులు ఛాత్రోపాధ్యాయులు ఎయిడ్స్ అవగాహన ర్యాలీ ను భీమునిపట్నం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బందితో కలిసి భీమునిపట్నం వీధులలో నిర్వహించారు.



సుమారు 20 సంవత్సరాల క్రితం ఎయిడ్స్ వ్యాధి అత్యధికంగా దేశంలో, రాష్ట్రంలో ఉన్న సమయంలో దీని నివారణకై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు,



ముఖ్యంగా కౌమారదశ విద్యార్థులకు హెచ్ఐవి పై అవగాహన కలిగించడం వల్ల వ్యాధి వ్యాధి తీవ్రత తగ్గిందని, ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండి దేశం నుండి ఈ వ్యాధిని తరిమి వేసే విధంగా నివారించుకోవాలని డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు అన్నారు. హెచ్ఐవి రోగుల పట్ల సానుకూల దృక్పథం కలిగి, ప్రభుత్వ వైద్యం ద్వారా అందించే సహాయం వారికి లభించే విధంగా తోడ్పడాలని, హెచ్ఐవి బాధితుల పట్ల సహానుభూతి కలిగి ఆదరించాలని సీనియర్ అధ్యాపకుడు జి జి ఎస్ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు ఎయిడ్స్ నివారణ ప్రతిజ్ఞా చేసారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ ఎల్. సుధాకర్, శ్రీ షేక్ అల్లావుద్దీన్, శ్రీ సి.ఏ. సోమయాజులు, శ్రీ ఎస్. త్రినాధరావు, శ్రీమతి జె,మాధవి, శ్రీమతి యం.మహాలక్ష్మి, శ్రీమతి పి.హరిణి, శ్రీ గొట్టేటి రవి పాల్గొన్నారు.

.




కలగా కనిపించే ఈ జీవితం గురించి చైతన్యం కలిగి ఉండే లక్షణం... వివేకం ద్వారా కలుగుతుంది. ఈ అవగాహన మనల్ని మరింత దృఢంగా చేసి, ఎలాంటి పరిస్థితుల్లోనూ సమతుల్యత కోల్పోకుండా ఉంచుతుంది. మన జీవితంలో జరిగే ప్రతి ఘటనకూ ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. వాటి నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకొని ముందుకు సాగుతూ ఉండాలి.

కొత్త సంవత్సరం ప్రారంభం అవుతున్న సమయంలో... చాలామందికి మరొక ఏడాది వెళ్ళిపోయిందే అనే విచారం పట్టుకుంటుంది. ఎవరికోసం ఆగని కాలగమనం గురించి కాసేపు ఆలోచించి... మళ్ళీ దైనందిన జీవితంలో మునిగిపోతారు. ఇదే తంతు ప్రతి ఏడాదీ జరుగుతుంది. ఈ విషయం గురించి మరింత లోతుగా ఆలోచిస్తే... మనలోని ఒక అంశం... కాలంలో జరిగే అన్ని ఘటనలకూ సాక్షిగా నిలుస్తుందనీ, మనలో ఉండే ఆ సాక్షి ఎప్పటికీ మారకుండా... కాలంతో జరిగే అన్ని మార్పులనూ గమనిస్తూ ఉంటుందనీ తెలుస్తుంది. జీవితంలో ఇప్పటివరకూ జరిగినవన్నీ ఒక కలలా అనిపిస్తుంది. కలగా కనిపించే ఈ జీవితం గురించి చైతన్యం కలిగి ఉండే లక్షణం... వివేకం ద్వారా కలుగుతుంది. ఈ అవగాహన మనల్ని మరింత దృఢంగా చేసి, ఎలాంటి పరిస్థితుల్లోనూ సమతుల్యత కోల్పోకుండా ఉంచుతుంది. మన జీవితంలో జరిగే ప్రతి ఘటనకూ ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. వాటి నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకొని ముందుకు సాగుతూ ఉండాలి.

గత ఏడాది కాలంలో మనం ఎన్ని రోజులు మంచి చింతనలో గడిపాం? ఎన్ని రోజులు మాయలో చిక్కుకొని క్షోభ పడ్డాం? వెనక్కు తిరిగి... ఆ ఏడాది మొత్తాన్ని ఒకసారి చూడండి. ఏ విషయంలోనూ వెన్ను చూపకండి. ఏ విషయాన్నీ తిరస్కరించకండి. అదే సమయంలో... మీ ఆత్మ మీద ధ్యాస పెట్టండి. ఈ సమతుల్యత సాధించడమే యోగం, ఆధ్యాత్మికత. కొందరు దీన్ని కేవలం మౌనం అనుకుంటారు. కొందరు ఉత్సవం అనుకుంటారు. కానీ ఆధ్యాత్మికత అంటే అంతరంగాల్లో మౌనం, బాహ్యమైన ఉత్సవం... అలాగే బాహ్యమైన మౌనం... అంతరంగంలో ఉత్సవం.

ఈ ఏడాది మనతో పాటు ప్రపంచం కూడా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంది. కానీ ఈ ప్రపంచాన్ని బాగుచేసే ప్రయత్నాన్ని మనం ఆపకూడదు. మనం దృఢంగా ఉన్నప్పుడే అది సాధ్యపడుతుంది. మనలో ఒక కర్త, ఒక సాక్షి ఉన్నారు. ఒకసారి ఆత్మావలోకనం చేసుకుంటే... మన చుట్టూ జరిగే సంఘటనలకు సాక్షిగా నిలుస్తూ... వాటి వల్ల ప్రభావితం కాకుండా ఉంటాం. మరోవైపు బాహ్య పరిస్థితుల వల్ల మనం ఉత్తేజితమయితే... మనలోని కర్త బయటకు వస్తాడు. పరిస్థితులకు తగినట్టు చాకచక్యంగా ప్రవర్తిస్తాడు. ఈ రెండు అంశాలు ధ్యానం వల్ల పెంపొందుతాయి. ఆత్మకు దగ్గరైతే... మనం చేసే పనులు చాలా శక్తిమంతంగా ఉంటాయి. మనం మంచి పనులు చేస్తే ఆత్మసాక్షాత్కారం అవుతుంది.

ఏది చేయాలి? ఏది చేయకూడదు? అనే విషయాల్లో గడచిన ఏడాది కాలం మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పింది. మనం పడిన ప్రతి బాధ... మనం మరింత లోతుగా ఆలోచించేలా చేస్తుంది. మనం అనుభవించిన ఆనందం ఒక కొత్త ఉత్తేజాన్నీ, ఆశనూ రేకెత్తిస్తుంది. గత ఏడాదిలో మనం ఎన్నో ఒడిదుడుకులను చూశాం. కొత్త సంవత్సరం మన జీవితంలోనూ, ఈ ప్రపంచంలోనూ కొత్త వెలుగును తీసుకువస్తుందని ఆశిద్దాం. ఆ వెలుగును స్వాగతిద్దాం. హింసారహితమైన, ఒత్తిడిరహితమైన సమాజాన్ని నిర్మించడానికి కంకణం కట్టుకుందాం. అంతర్లీనంగా దృఢంగా ఉందాం. మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి పాటుపడదాం.

***

# 'పాఠశాల పరిశీలన కార్యక్రమం' లో మొదటి సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులు

## [Institutional Observation Programme]

మొదటి సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులు డిసెంబర్ 12 నుండి 15వ వ తేది వరకు తమ స్వస్థలాలలో గల పాఠశాలలను పరిశీలించే ఐ.ఓ.పి. కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



గుర్తింపు కలిగిన ప్రైవేట్ పూర్వ ప్రాథమిక పాఠశాల, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొదలగు కేటగిరీల కింద ఛాత్రోపాధ్యాయులు తమ నివాస పరిధిలోని ఈ కేటగిరి పాఠశాలల పరిశీలన నిమిత్తమై పంపబడ్డారు.







ఛాత్రోపాధ్యాయులు వారు సందర్శించిన పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, ఉదయపు అసెంబ్లీ జరుగుతున్న తీరు, పాఠశాలలో



గల సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం, త్రాగునీరు విద్యుత్ సౌకర్యం, పాఠశాల ఫర్నిచర్, ఆట స్థలము మొదలగు సమాచారాన్ని సేకరించారు.



ఉపాధ్యాయులు బోధనా తీరును, వారు ఉపయోగించే బోధనోపకరణములను వీరు పరిశీలించారు. ఉపాధ్యాయులు రాసే వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక మొదలగు వాటిని ఉపాధ్యాయులను అడిగి పరిశీలించారు.



పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కరికులర్ కార్యక్రమాలు, ఆచరిస్తున్న ప్రత్యేక దినాలు మొదలగు వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు నిర్వహించే వివిధ రికార్డుల గురించి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారు పొందుతున్న సౌకర్యాలు గురించి, వారి అభ్యసన సామర్థ్యాలు గురించి తెలుసుకున్నారు.



ఈ అన్ని వివరములను రికార్డు రూపంలో తయారుచేసి జిల్లా విద్యా శిక్షణ సంస్థ సంబంధిత అధ్యాపకునకు సమర్పిస్తారు.

**......పి. రాజేశ్వరి,**

**I Year D.El.Ed.,**



కవితలు-గేయాలు

## కొత్త జ్ఞాపకాలు..

గత జ్ఞాపకాలు నెమరువేస్తూ...
కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ...
ప్రకృతిలో అందాన్ని...
సున్నితమైన భావాన్ని...
అందమైన మనస్సుని...
రాబోయే కొత్త సంవత్సరంలోనే కాకుండా,
జీవితాంతం ఆస్వాదిస్తు ఉండాలని కోరుకుంటూ
కొత్త ఆశలు, కొత్త ఆశయాలుఇ
కొత్త అవకాశాలు, సరికొత్త ఆనందాలతో...
చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ...
మదురమైన జ్ఞాపకాలు...
కొత్త సంవత్సరంలోనే కాకుండా
అనుదినం ఉండాలని
కోరుకుంటూ...

...సుసర్ల

## శుభాకాంక్షలు

నూరేళ్ళ అందరూ ఆనందంగా
తరగని ప్రేమాభిమానాలు పొందుకొని
నవజీవన రాగాలను ఆలపిస్తూ
సంతోష సుమగంధాలు వెదజల్లుతూ
వలచినవన్ని అందుకొని విజయో-
త్సవాలతో విహరించుచూ
రమణీయ శోభలతో ప్రకాశించుచూ
శుభమస్తని దేవుని దీవెనలు అందుకొని
భానుని లేలేత కిరణముల వలే
కాంతులు విరజిమ్ముతూ
క్షణ క్షణము ఉల్లసించి, ఉత్సహించి
లక్ష్య సాధకులై, బోధకులై
తోటివారి, అందరి హృదయాలను గెలవాలని
మనసారా కోరుకొంటూ....

...అనుజ్ఞ ద్వితీయ సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయిని

## గీతం...

ఒరె... ఒరె... ఒరె... వెంకన్న ఇంక లేవరో నీవింక లేవరో
అరే బానిస బ్రతుకున వీడి బయలుదేరరో 2x

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్నారు
పల్లె ప్రాంత అభివృద్ధికి నిర్లక్ష్యం చేస్తుంటే
పల్లెల్లో మన బ్రతుకులు బండబారెరా
పట్టణాల్లో బ్రతుకులు మెరుగుపడెనురా !!ఒరె...!!

పగలనక రేయనక కష్టించి మన బ్రతుకులు
పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక
కష్టిమచిన నీకు కఠిన నేల దక్కెరా
కూర్చున్న దొరకు పట్టుపరుపులాయెరా !!ఒరె...!!

పట్టణాల్లో పిల్లలు బడులకు పోతావుంటే
పల్లెల్లో పిల్లలు గట్ల పుట్లనంటెఉంటే
పట్నాల్లో పిల్లలు దొరబాబులాయెరా
పల్లెల్లో పిల్లలు కూలీలాయెరా !!ఒరె...!!

సేకరణ: కె. సుమిత్ర
ద్వితీయ సెమిష్టర్
ఛాత్రోపాధ్యాయిని

ఆ.వె: మంచి మనసు సాక్షి
మధురపల్లవమును!
మంచి జయముతోడ
మాన్యతయును!
శుభముబొందిమీరు
సుఖమారవిలసిల్లు!
కాలగమనమందు కాంక్షలివియె

....చంద్రమౌళి




## రచనలకు ఆహ్వానం

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కు చెందిన ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, కథలు, కవితలు, విద్యపై మరియు సమకాలీన అంశాలపై వ్యాసాలు, విజయ గాథలు మొదలైన రచనలకు **భీమిలి డైట్ సమాచార స్రవంతి** ఆహ్వానం పలుకుతోంది. మీ రచన, మీ స్వంతమని ధృవ పత్రంతో dietvspquality@gmail.com ఈమెయిల్ కు లేక 9573573065 కు వాట్సాప్ కు పంపించండి.

మీ పాఠశాలల విద్యార్థులను రచనలు చేసే విధంగా ప్రోత్సహించ వలసినదిగా కోరుచున్నాము.



........ ఎడిటర్

## ...సిన జిల్లా స్థాయి కళాఉత్సవ్ పోటీలు

..., న్యూస్‌టుడే: అమరావతిలో ఈనెల ...గనున్న రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ పోటీలకు ...జిల్లా నుంచి ప్రథమ స్థానం పొందిన ...పుతున్నట్లు భీమిలి డైట్ కళాశాల ప్రధా



నాచార్యులు యు.మాణిక్యం నాయుడు ... లిలోని డైట్ కళాశాలలో రెండు ... జిల్లాస్థాయి కళాఉత్సవ్ పోటీలు ... ఇందులో ఏకపాత్రాభినయం, ... నృత్యం, జానపద గేయాలు, ... ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థా... కలకు బహుమతులు అందించారు. ... సాయంత్రం జరిగిన ముగింపోత్సవంలో ... కళాశాల ప్రధానాచార్యులు మాణిక్యం నాయుడు మాట్లాడుతూ జిల్లా ...థమంగా నిలిచిన 1553927231 జట్లు తమ ప్రతిభకు ...ను పెట్టి రాష్ట్రస్థా... ...ించాలని ...ఎల్.సుధా ...వి, జి. ... పి.

PRESS PRESS PRESS

## ఎయిడ్స్ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

భీమునిపట్నం(న్యూస్‌విజన్): ...

# కళలు మన సంస్కృతికి ప్రతిబింబం

### కళా ఉత్సవ్‌లో భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యంనాయుడు



విజేతలతో డైట్ ప్రిన్సిపాల్, సిబ్బంది

**భీమునిపట్నం, డిసెంబరు 7 :** కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ యు.మాణిక్యంనాయుడు అన్నారు. కళా ఉత్సవ్‌లో భాగంగా బుధవారం విద్యార్థులకు ఏకపాత్రాభినయం, శాస్త్రీయ సంగీతం, ఇండోజినెస్ టాయ్స్ తయారీ తదితర విభాగాల్లో జరిగిన పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి 56 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి విభాగంలోనూ మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారు ఈ ...ల 12న అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొం...రన్నారు. విజేతలంతా కళల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకు గెలుపొందాలని ఆకాంక్షించారు. పోటీల కోఆర్డినేటర్, వైస్ ...ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు... పాటు కళలపై కూడా మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు జీజీఎస్ నాగేశ్వరరావు, షేక్ అల్లా ఉద్దీన్, ఎస్...

## చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ



విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్ మాణిక్యంనాయుడు

**ప్రజాశక్తి -భీమునిపట్నం :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ డైట్‌లో నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో డైట్ ఛాత్రోపాధ్యాయులు ప్రతిభ కనబరిచినట్లు డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు తెలిపారు. మంగళవారం ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు గెలుచుకున్న ఎస్‌కె ...రస్సు, పి పవిత్రలకు సర్టిఫికెట్లు, బహుమతులు ... ...శ్వరరావు పాల్గొన్నారు.

## డైట్‌లో 23, 24 తేదీల్లో వర్క్‌షాప్

**భీమునిపట్నం:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్... భాగంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆ...ర్యంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపా... యు.మాణిక్యంనాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర... జిల్లాల్లో వెలుగులోకి రాని స్వాతంత్ర సమరయో...ులు, చారిత్రక కట్టడాలు, చారిత్రక వ్యక్తులు, విశే...ిన సంస్కృతి మొదలైన అంశాలకు సంబంధించిన... ...ప్పదనంపై డిస్ట్రిక్ట్ రెపోజిటరీ తయారుచేస్తారని... ...ప్పారు. దీనికి సంబంధించిన శిక్షణ జరుగుతుంది... ఇందులో కళాకారులు, రచయితలు, ఉపాధ్యా...ులు పాల్గొనవచ్చని తెలిపారు. ...

## కళాఉత్సవ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో డైట్ అధ్యాపకులు

**భీమునిపట్నం, న్యూస్‌టుడే:** రాష్ట్రస్థాయిలో ఈనెల 12, 13 తేదీల్లో విజయవాడలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన విద్యార్థులు పలు అంశాల్లో ప్రతిభను చాటిచెప్పి పలు స్థానాలు సాధించారు. ఇటీవల భీమిలి డైట్ కళాశాలలో జిల్లాస్థాయి కళాఉత్సవ్‌లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో భీమిలి మండలం మజ్జివలస జెడ్పీ హైస్కూలు నుంచి బాలుర విభాగంలో జానపదగీతాల పోటీల్లో విద్యార్థి పి.గణేష్‌నకు ద్వితీయ స్థానం లభించింది. ఆనందపురం జెడ్పీ హైస్కూలు నుంచి సంగీతంలో ఎల్.మైత్రికి రెండోస్థానం, అనకాపల్లి జీవీఎంసీ గర్ల్స్ హైస్కూలు నుంచి శాస్త్రీయ నృత్యంలో కె.రెష్మితా అపూర్వ మూడోస్థానం, విశాఖ చైతన్య స్కూలు నుంచి వి.అనితారెడ్డి జానపద నృత్యంలో ద్వితీయ స్థానం, సబ్బవరం మండలం ఆరిపాక జెడ్పీ హైస్కూలు నుంచి ఎస్.జశ్వంత్ సోలో డ్రామాలో ద్వితీయ స్థానాలు సాధించారు. అలాగే విశాఖ కాశ్యప్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి ఎస్.భానుప్రకాశ్ 2డి డ్రాయింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి త్వరలో జాతీయ విద్య శిక్షణ పరిశోధన మండలి(ఎన్.సి.ఇ.ఆర్.టి) ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ కళాపోటీలకు ఎంపికయ్యాడని డైట్ కళాశాల ప్రధానాచార్యుడు యు.మాణిక్యం నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు వీరికి చక్కటి తర్ఫీదు నిచ్చిన డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్, అధ్యాపకులు గొట్టేట రవి, సోమయాజులు, రామలక్ష్మిలను అభినందించారు.




a Report by B.V. Ramalaksmi & C.A. Somayajulu

Kala Utsav festival of Arts is celebrated every year in November by diets in each district followed state Kala Utsav in December organised by SCERT and national Utsav in January by NCERT from 2015.



It's really a feast to our eyes 9th to 12th class students of any school can participate in these competitions there are totally 10 areas for boys and girls to visualise their talents



One student can participate in only one competition and the winner candidates of national level first second and third or not allowed to participate again.



Kala Utsav district level competitions notification was given by diet principal sir on 28 November and competitions conducted on 6th and 7th of December at diet Bheemunipatnam.



Nearly 45 schools 150 students with teachers and escorts attended to participate in this on sixth classical and folk-dance, instrumental music Percussive and melody, Visual Arts 2D and 3D took place.

Kala Utsav 22 and 23 a journey from district to National





Kala Utsav festival of Arts is celebrated every year in November by diets in each district followed state Kala Utsav in







December organised by SCERT and national Utsav in January by NCERT from 2015. It is really a feast to our eyes 9th to 12th class





students of any school can participate in these competitions there are totally 10 areas for boys and girls to visualise their talents





The competitions held at different areas under the observation of qualified judges. The DIET auditorium is filled with participants and marvellous

performances were ready to start the opening ceremony was taken place by a prayer song and with a beautiful dance of DIET student teacher Jayalakshmi.



The competitions started with classical dancer Kuchipudi Dr kalisa Begum and Smt. Yamini acted as judges in this area Rashmika Apurva selected as the best No male participant was there in this area.





Next folk dances took place. in the female participants, V. Ishita Reddy stood first Butta Bomma.

In male our district famous folk dance Tappeta Gullu was performed by Bhavani of ZP HS Chipada catches the eyes of the audience and selected for state participation.



In instrumental music female L. Mytreyi of ZPHS, Anandapuram and in male category G. Devi Prasad of ZPHS Nakkapalli stood first. In 2D visual arts boys and Bhanu Prakash of Shri Kashyap college got first out of all participant in girls K. Kusuma of KGBV Padmanabham took the first place. 3D visual arts boys Ch. Prem Kumar of ZPHS, Aripaka,



from girls- K. Yamini of KGBV Bhemili Beat out others.



Mrs L. Chandrakala madam DEO of Visakhapatnam and Sri. B. Srinivasa Rao garu Additional Project Coordinator, Samagra Siksha, Visakhapatnam attended the prize distribution ceremony and blessed the children who participated in the program. With national anthem the day program ended.





Day 2 started with the dance performance of DIET student teachers. Vocal music



classical traditional folk indigenous Toys and Games and drama solo acting for boys and girls took place. Candidates in these areas gave tough





competition in vocal music classical D. Ramya, ZPHS,



Nadupuru, Pedagantyada mandal stood first. In vocal music folk Mr. P. Ganesh of ZPHS, Majjivalasa, Bheemunipatnam mandal and R. Yamana of ZPHA, Aripaka of Sabbavaram mandal were the winners of first place.



The presentation ceremony was taken place in the evening by the Principal, Vice Principal, and other lecturers of DIET with judges.





The 2day festival of Kala Utsav filled happy feelings and memorable experiences in the hearts of all the persons. The persons who won first second and third places were honoured with mementos and certificates.



The first position persons of all areas were sent to the state level Kala Utsav held at Vijayawada in hotel Madhuvan on 12th and 13th of December 2022.



The Visakhapatnam team of Kala Utsav reached the state level program on 11th night with



Sri C.A. Somyajulu DIET lecturer and Smt. B.V. Ramalakshmi, School Assistant (English) ZPHS, Aripaka.



The opening ceremony taken place by the education minister Sri Botsa Satyanarayana Garu



Director of School Education Sri Suresh Kumar Garu SCERT director Sri B. Pratap Reddy Garu and NTR District DEO Smt. Renuka madam. On the occasion the dignitaries advised teachers to work hard for bringing out the innated talent of the students.









On day 1 Vocal music classical and folk took place along with visual arts 2D, 3D, instrumental and Indigenous toys.

Day2 classical and folk dances and mono action for male and female took place.





We can proudly say that Visakhapatnam district own 1- first prize, 3 second prize and 2 third prizes (total 6 prizes).

The particulars are Classical vocal female L. Mythri of ZPHS Anandapuram and in classical dance Rashmika Apurva of GVMC Girls High School, Anakapalli stood in state 3rd place.



In folk song Vocal P. Ganesh of ZPHS, Majjivalasa and in folk dance V. Ishitha Reddy Chaitanya Techno School and in mono action N. Jaswant of of ZPHS, Aripaka stood 2nd place in the state.



The prestigious state level first winner and national level contestant from Vizag district is Mr N. Bhanuprakash of Sri Kashyap Junior College in visual arts 2D area.





The 48 hours of joy continued up to 13th afternoon reaching Vizag. The National level competitions will take place at RIE, Bhuvaneswar from 2nd to 7th January 2023. The training and shaping of the art performance is going on with all our efforts to win the National Award. Waiting for the best result. We all all wish good luck to Mr Bhanu Prakash at National level presentation to bring the prestigious award.

… All the best BHANU !



## అమ్మ

అమ్మ కడుపులో ఉండి నేను అరికాళ్ళతో తంతూ ఉంటే ....
నేను అప్పుడే అడుగులు వేస్తున్నానని పొంగిపోతుంది అమ్మ...
అమ్మని బాధ పెడుతూ ఈ ప్రపంచాన్ని నేను చేరినప్పుడు... తన
బాధని మరిచి తన పక్కనే ఉన్న నన్ను చూసి
చిరునవ్వులు నవ్వింది అమ్మ...
మొదటిసారి నేను మాట్లాడితే....
మౌనంగా నన్ను చూస్తూ మురిసింది అమ్మ...
తన వేలు పట్టుకొని నేను తప్పటడుగులు వేస్తే...
నేను పడిపోకుండా నన్ను కాస్తూ ఉండేది అమ్మ...
పరిగెత్తి నేను పడిపోతే, మా ఇంటి గడపనే కొట్టేది అమ్మ...
అన్నం తినకుండా నేను మారం చేస్తే చందమామని చూపి
బుజ్జగిస్తూ నా ఆకలి తీర్చేది అమ్మ...
ఆకాశం గర్జిస్తుంటే ఆ చప్పుడుకు నేను భయపడుతుంటే
తన ఒడిలోనన్ను దాచుకొని ఆ ఆకాశాన్ని భయపెట్టేది అమ్మ..
చీకట్లో నేను పడుకోకుంటే...
తన జోల పాటతో నన్ను పడుకోబెడుతుంది అమ్మ...
నేను తీసే ప్రతీ శ్వాసకి మూలం అమ్మ...
నే వేసే ప్రతి అడుగుకి ఆదర్శం అమ్మ...
నేను కన్నులు తెరిచి ఈ ప్రపంచాన్ని చూసినప్పుడు...
అమ్మా.. నీ పెదవిపై విరబూసిన చిరునవ్వులు..
నేను కనులు మూసే వరకు వాడిపోకుండా చూస్తాను అమ్మ....

...........ములగాపాక కీర్తి

## నాన్న

ఉద్యోగం అంటూ ఉదయాన్నే లేచి వెళ్లే నాన్న...

ఇంటి పట్టున ఉండలేడు - కంటి నిండా నిద్ర పోలేడు

ఇంటినే కాదు అందరినీ ఒంటి స్తంభం పై మోస్తున్న

నాన్న ఎప్పుడూ ఒంటరి వాడే.

సంపాదనంతా కుటుంబానికి పెచ్చించి మిగిలింది దాచి

పిల్లల్ని మెరుగు పెట్టడం కోసం

పదును పెట్టడం కోసం ఆంక్షల్ని, శిక్షల్ని రచించి

తాను శత్రువై - కుటుంబ సౌకర్యం కోసం

ఇంటా బయట నిరంతర పోరాటం చేసే

నిస్వార్థ యోధుడు నాన్న

"ఎవరక్కడ" అని అధికారం చెలాయించే నాన్నే

గనక ఒక్క క్షణం మనసు మార్చుకొనినా సంపాదనంతా-

నా యిష్టం అని అనుకొంటే.... ఇక ఎవరెక్కడ?

.....కోన భాను.

## నా పాఠశాల ....

ఓనమాలు అవపోసన చేసే మాతృ శాల
ఆలోచనల ఆజ్యానికి యజ్ఞశాల
ఆచరణ నిరూపిత ప్రయోగశాల
విలువలు ప్రవచించు వేద శాల
జ్ఞానం ప్రబోధించు విజ్ఞాన శాల
బోధన సూత్రం అనువర్తించే గణిత శాల
మమతలు పంచె మైత్రి శాల
సమతను సమతను చాటే సఖ్యత శాల
భిన్న మతాల మణిమాల
మధురములు పంచె సంగీత శాల
నడకలు నేర్పే నర్తనశాల
వ్యాయామ కౌశలాలు నేర్పే క్రీడాశాల
గురు దేవుళ్ళందరూ ఒకే చోట వెలసిన కోవెల...

.........షేక్ అల్లావుద్దీన్
అధ్యాపకులు

## వివేకానందుని ప్రేరణా గీతం

జ్ఞానఖని వివేకుని సుందర స్వప్నం
సాకారం చేయుటకై కావాలి యత్నం
చేయి చేయి కలిపి మన భవిత బాట తెలిపి
నడుము కట్టి భుజం తట్టి నడవాలి అందరం.. !!జ్ఞా!!
నేటి విద్యాసారం భౌతిక సుఖముల తీరం
పాశ్చాత్యపు ఒరవడిలో నిజ సంస్కృతి నిస్తేజం
వ్యక్తిలోని శక్తిని మేల్కొల్పుట యే విద్యయని
ఘోషించిన నరేంద్రుని బాట మాట కావాలి.. !!జ్ఞా!!
ఉన్మాదపు మార్గములో యువత అడుగులిడకుండా ఉప్పెంగే
యువ శక్తి చెడు తలపుల పడకుండా
దేశ హితమే లక్ష్యంగా యువలోకం కదలాలి
తమ గమ్యం చేరువరకు ఆగకుండా సాగాలి.. !!జ్ఞా!!
తమ సౌఖ్యం త్యజియించి పరులు కొరకు తపియించి
దీన ఉద్ధరణకు మనమంకితమవ్వాలి
కొండలలో అణగారిన గుండెలలో కొలువుంటూ
నరుడే నారాయణుడని తెలిసి సేవ చేయాలి !!జ్ఞా!!

......... త్రినాధరావు సారిపల్లి. అధ్యాపకులు.


# పరీక్ష పె చర్చా కోసం నమోదైన ఎంట్రీల మూల్యాంకనం




కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ తొమ్మిది నుండి 12వ తరగతి విద్యార్థులకు నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారితో మాట్లాడే అవకాశం కల్పించింది పరీక్ష పై చర్చ 2023 అనే పోటీల్లో విద్యార్థులు పాల్గొని పరీక్ష పై చర్చ ఆరవ సంపుటిలో నేరుగా ప్రధానమంత్రి తో మాట్లాడవచ్చు పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురవకుండా ఉండాలంటే ఏ విధమైన సలహాలు పాటించాలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఈ చర్చలో పాల్గొని మాట్లాడే అవకాశం కల్పించబడుతుంది. ఈ పోటీలో పాల్గొనదలిచిన విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హెచ్టిపి ఇన్నోవేటివ్ ఇండియా గవర్నమెంట్ డాట్ ఇన్ వెబ్సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నారు. విద్యార్థుల కొరకు a. మీ స్వాతంత్ర యోధులను తెలుసుకోండి b. మన సంస్కృతి మనకు గర్వకారణం c. నా పుస్తకం నా ప్రేరణ d. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడండి e. నా జీవితం నా ఆరోగ్యం f. నా స్టేటస్ నా కల g. హద్దులు లేని విద్య హెచ్ పాఠశాలల్లో నేర్చుకోవడానికి బొమ్మలు మరియు ఆటలు,

ఉపాధ్యాయులు కొరకు a. మన వారసత్వం b. అభ్యసన పర్యావరణాన్ని ప్రారంభించడం c. నైపుణ్యం కోసం విద్య d. తక్కువ కరుకులర్ లోడ్ మరియు పరీక్షలకు భయంలేని వాతావరణం e. భవిష్యత్తు విద్య సవాళ్లు.

తల్లిదండ్రుల కోసం a. నా బిడ్డ నా గురువు b. నియోజన విద్య ప్రతి ఒక్కరిని అక్ష రాశులను చేయడం c. కలిసి నేర్చుకోవడం మరియు పెరగడం మొదలగు థీమ్లను నిర్ణయించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకొని పైన తెలిపిన వివిధ టీమ్లపై తమ అభిప్రాయాలను డిసెంబర్ 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించబడినది. ప్రధానమంత్రి తో మాట్లాడాలనుకునేవారు పరీక్షలపై చర్చకు సంబంధించిన ప్రశ్నలను కూడా నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి సుమారు 40 వేల మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.




వీరందరి అభిప్రాయాలను జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం అధ్యాపకులు పరిశీలించి విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను నాణ్యతను బట్టి వారిని ఏ, బి, సి, డి కేటగిరీలుగా వర్గీకరించడం, రాష్ట్ర విద్యాశాఖకు పంపడం జరిగింది డిసెంబర్ 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు కొనసాగిన ఈ పరిశీలన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వ్యూ మాణిక్యం నాయుడు గారి పర్యవేక్షణలో అధ్యాపకులు శ్రీ జి జి నాగేశ్వరరావు శ్రీ జి. రవి, శ్రీ అల్లావుద్దీన్, శ్రీ ఏ సామ్యాజులు, శ్రీమతి జె. మాధవి, శ్రీమతి హరిణి మరియు శ్రీ ఎస్ త్రినాధరావు విద్యార్థుల లు సమాధానాలను పరిశీలించారు. మెరుగైన సమాధానాలు రాసిన విద్యార్థుల జాబితాలను ఎస్సీఈఆర్టీ కి అందించారు. ఆపై ఏ గ్రేడ్ పొందిన విద్యార్థుల జాబితా కేంద్రానికి పంపించడం జరిగింది. ..... **జె.మాధవి, అధ్యాపకురాలు.**

# నాడు-నేడు 2022









భీమునిపట్నం నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు  శ్రీ ఎమ్. శ్రీనివాసరావు గారికి,
నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుయజేస్తున్న డైట్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది.



విశాఖపట్నం జిల్లా గౌరవ జాయింటు కలెక్టర్ దంపతులకు,
నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుయజేస్తున్న డైట్ ప్రిన్సిపాల్ మరియు అద్యాపక సిబ్బంది.

Happy New Year

ఎన్నో ఆశలను మోసుకొస్తున్న

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ..

**2023**

**భీమిలి డైట్** సమాచార స్రవంతి

పాఠకులందరకు....

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



విజయవాడ కృష్ణలంక లోని నిర్మలా శిశు భవన్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో కేక్ కోయించి కాసేపు వారితో ముచ్చటించి, నూతన సంవత్సరంను ప్రారంభించిన గౌరవనీయ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి శ్రీ ప్రవీణ్ ప్రకాష్ ఐ.ఎ.ఎస్ గారు.






విశాఖపట్నం జిల్లా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. మల్లికార్జున ఐ.ఎ.ఎస్ గారికి, మరియు రీజనల్ జాయింటు డైరెక్టరు శ్రీమతి యమ్. జ్యోతి కుమారి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న డైట్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది.

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY